అర్చకులకు సన్మానం



అర్చకులను సన్మానించిన ఆలయ చైర్మన్ నాగిరెడ్డి తదితరులు

మూసాపేట: శ్రీ రామనవమి వేడుకలు విజయంతంగా ముగియడంతో మంగళవారం ఆలయ చైర్మన్ నాగిరెడ్డి ఆలయ అర్చకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కల్యాణం, ఊరేగింపు, పట్టాభిషేకం తదితర పూజలు ఘనంగా జరిగాయని, అర్చకుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణసూరి, యోగనంద నరసింహాచార్యులు, రామానుజాచార్యులు, బలరామ కృష్ణులు తదితరులు పాల్గొన్నారు.

దీనబంధు కాలనీలో నేడు చిన్నారులకు ఆధార్ క్యాంప్

ఆల్విన్‌కాలనీ: దీనబంధు కాలనీ కమిటీ హాల్‌లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి ఐదేళ్ల చిన్నారులకు ఆధార్‌కార్డు సెంటర్ ఏర్పాటు చేసినట్లు అంగన్‌వాడీ టీచర్ దుత్తలూరి దస్తగిరమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని దీనబంధు కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీఆర్‌ఎస్ బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్ష

కూకట్‌పల్లి: తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



దిబ్య జ్యోతి సింగ్ (ఫైల్)

మోతీనగర్: బతుకుదెరువుకు నగరానికి వలస వచ్చిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అసోం రాష్ట్రం, లక్కింపూర్‌కు చెందిన ప్రియాంక నియోగ్, దిబ్య జ్యోతి సింగ్ (27) దంపతులు గత నవంబర్‌లో నగరానికి వలస వచ్చి ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ అల్లాపూర్ డివిజన్ కె. ఎస్.నగర్‌లో నివాసం ఉంటున్నారు. గత శనివారం ఉద్యోగానికి వెళ్లినదిబ్య జ్యోతి సింగ్ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన అతని భార్య ప్రియాంక అతడి కోసం గాలించినా ఆచూకీ తెలియరాలేదు. మంగళవారం ఆమె అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిరుధాన్యాలపై అవగాహన



బాలింతలు, గర్భిణులతో సూపర్‌వైజర్ శోభారాణి

సుభాష్‌నగర్: గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడి సెంటర్లలో ఇచ్చే పోషక చిరుధాన్యాలను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని దుండిగల్ సూపర్‌వైజర్ శోభారాణి అన్నారు. దుండిగల్ మున్సిపల్ బహదూర్ పల్లి శ్రీరామ్ నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం టీచర్ ప్రేమలత ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శోభారాణి పోషకాహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అంగన్‌వాడీలో అందిస్తున్న చిరుధాన్యాలను క్రమం తప్పకుండా తీసుకుంటామని వారితో ప్రతిజ్ఞ చేయించారు.

రక్తదానం చేయండి



రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

దుండిగల్: రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన దుండిగల్‌లోని అరుంధతి ఆస్పత్రిలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలన్నారు.

రాంనరేష్ నగర్ అభివృద్ధికి చర్యలు



రాంనరేష్ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఆలీ తలాబ్ చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేష్ నగర్ కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు ఆయన మంగళవారం కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రాం నరేష్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసులు కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అదే విధంగా కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ వ్యవస్థ, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ స్పందిస్తూ రాంనరేష్ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలో సీసీ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, దశల వారీగా అన్ని రోడ్లను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలీ తలాబ్ చెరువులో సుందరీకరణ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దుతామని, చెరువుకు మహర్దశ కల్పిస్తామన్నారు. చుట్టు పక్కల కాలనీ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పిస్తామని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సెంటర్ తనిఖీ



ఫిజియో థెరపీ కేంద్రాన్ని సందర్శించిన ఎన్‌ఆర్‌ఐ అచ్యుత్ కల్యాణ్

మోతీనగర్: మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎన్‌ఆర్‌ఐ సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియో థెరపీ కేంద్రాన్ని మంగళవారం అమెరికాలోని డల్లాస్‌లో నివాసముంటున్న ఎన్‌ఆర్‌ఐ కో స్పాన్సర్ కొడాలి అచ్యుత్ కల్యాణ్, తన కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు, రోగుల ప్రతిస్పందనను అడిగి తెలుసుకున్నారు. వారికి రోగులకు బిస్కెట్ ప్యాకెట్‌లను అందజేశారు. అనంతరం సేవా భారతి ట్రస్టీ బైరెడ్డితో కలిసి సేవా భారతిని సందర్శించారు. అనంతరం సేవాభారతి పబ్లిక్ చారిటబుల ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు కామాక్షి, దేవదాస్, సాయికుమార్, శ్రీ శుక్ల, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే ఉత్సవాలు విజయవంతం



ఆలయ అర్చకులు, సిబ్బందిని సన్మానిస్తున్న బాకారం బుచ్చయ్య

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌లోని దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గత వారం రోజులుగా శ్రీరామ నవమి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన ఆలయ సిబ్బంది, అర్చకులను ఆలయ పాలక కమిటీ చైర్మన్ బాకారం బుచ్చయ్య మంగళవారం శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు, దేవునికి అనుసంధానంగా అర్చకులు, సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. త్వరలో జరగబోయే శ్రీహనుమాన్ జయంతి, ఆలయ బ్రహ్మోత్సవాలను కూడా అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పాలక కమిటీ సభ్యులు అనుపమ, మల్లిఖార్జున రెడ్డి, రామకృష్ణ, అనిల్ కుమార్ చార్యులు, ఆలయ అర్చకులు లక్ష్మణ శాస్త్రి, వెంకటచార్యులు, సనత్‌చార్యులు, సిబ్బంది రాజు, సర్వేష్, రాజశేఖర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సముచిత స్థానం



జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాధవరం కాంతారావు, వినోద్ గౌడ్ తదితరులు

కూకట్‌పల్లి: పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్, ప్రగతినగర్‌లో డివిజన్ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాంతారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే భారతమాత ముద్దు బిడ్డలన్నారు. 46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, బీజేపీ సీనియర్ నాయకులు గున్నల వినోద్, భగవాన్ రెడ్డి, సదానంద్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ కె. వినోద్, బీజేవైఎం అధ్యక్షుడు శివాచారి, ప్రధాన కార్యదర్శి ఆకుల రాము, వేణుగోపాల్, రాజేందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, రేణుక, లక్ష్మీ, నాగమణి, విజయ్, నర్సింగ్, సీతారాం, శ్రీనివాస్ చారి, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, మద్దతుదారులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధి లోని సఫ్దార్ నగర్ సీ బ్లాక్‌లో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టాన సీసీ రోడ్డు పనులను మంగళవారం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో డివిజన్ పరిధిలోని అన్ని బస్తీ, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరలో నాలా అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, రాంబాబు, షామిద్, మల్లేష్, మొహమ్మద్, నసీమ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కుత్బుల్లాపూర్ : ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సరిత భర్త యుగేంద్రరావును మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించారు. మంగళవారం ఆయన పేట్ బషీరాబాద్ సమీపంలోని రెనోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యుగేంద్రరావును పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 6 వద్ద వాహనం ఢీకొట్టగా ఈ ఘటన చోటు చేసుకుందని వివరించారు. ఆయన వెంట పార్టీ నాయకులు మాధురి శివాజీ రాజు, రాజిరెడ్డి, సతీష్ సాగర్ తదితరులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

కుత్బుల్లాపూర్ :కొంపల్లి డివిజన్‌లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని, మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని కొంపల్లి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పెద్ద బుద్దుల సతీష్ సాగర్ అన్నారు. నూతనంగా మున్సిపల్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ పెద్దల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. 2020 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మాధురి శివాజీ రాజు రెండు ఓట్ల స్వల్ప మెజార్టీతో ఓడిపోగా మోహన్ రెడ్డి ఒక్క ఓటు తేడాతో ఓడిపోయాడు. మిగిలిన నాలుగు స్థానాలు బీజేపీ కౌన్సిలర్ స్థానాలు గెలుపొందడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో బీజేపీ బలంగా ఉందని, త్వరలోనే మున్సిపల్ కార్యవర్గాన్ని ప్రకటించి వచ్చే గ్రేటర్ ఎన్నికలకు సిద్ధమవుతామన్నారు.

జూనియర్ కళాశాలకు భవనం నిర్మించండి



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య

మూసాపేట: కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించాలని కోరుతూ మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపాల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎంతోమంది పేద విద్యార్థులు కొన్నేళ్లుగా రేకుల షెడ్డు కింద చదువుకుంటున్నట్లు తెలియడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కళాశాలను పరిశీలించి భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

అటెన్షన్ ప్లీజ్

ఆర్‌టీసీ బస్సు టెర్మినల్‌లో ప్రమాదకరంగా మూతలేని డ్రైనేజీ మ్యాన్‌హోల్....

మూసాపేట: కూకట్‌పల్లి, ప్రశాంత్‌నగర్‌లోని ఆర్‌టీసీ బస్సు టెర్మినల్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూతలేకుండా ప్రమాదకరంగా ఉంది. బస్ టెర్మినల్‌లోకి నిత్యం ఎన్నో బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. బస్సు లోపలికి వెళ్లే సమయంలో మ్యాన్‌హోల్‌లో టైరు పడితే వాహనం నిలిచిపోవడమే కాక రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. నెల రోజులకు పైగా సమస్య ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



మూతలేకుండా ఉన్న మ్యాన్‌హోల్

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం



పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

కుత్బుల్లాపూర్: రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం అందరికి స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొంపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూన శ్రీశైలంగౌడ్ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉస్మాషాకీర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు కందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, శివ కుమార్, అంజి ముదిరాజ్, నవీన్, చందర్ నాయక్, మాధవి రెడ్డి, చంద్రకళ, రేణుక రెడ్డి పాల్గొన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ, 18వ డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, కడియాల ఇందిరా, చౌదరి, ,జగదీష్ యాదవ్, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, జగన్ యాదవ్, అంజి బాబు, కృష్ణ గొల్ల, రమణి, హరీష్, జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. గాజులరామారంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్ శ్రీరామ్ నగర్ లో డివిజన్ నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పున్నరెడ్డి, బుచ్చి రెడ్డి డివిజన్ అధ్యక్షుడు ఎండి లాయక్, అంజలి యాదవ్, సంజీవ రెడ్డి, రషీద్ భేగ్, లాల్ మహమ్మద్, మధు, ప్రసాద్, ఘఫర్, బలరాం, రహేన బేగం, లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలు చెప్పుకుంటాం.. సమయం ఇవ్వండి సారూ..

స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం నాయకుల వినతి



నిరసన తెలుపుతున్న స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ వీసీ తమ సమస్యలను వినేందుకు కాస్తా సమయం ఇవ్వాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేతలు అన్నారు. ఈ మేరకు ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం వర్సిటీ అడ్మిన్ బ్లాక్ ఎదుట విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుల జవాజి దిలీప్, రాహుల్ నాయక్ మాట్లాడుతూ ఏడాది తర్వాత నియమితులైన విశ్వ విద్యాలయ ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డి విద్యార్థులకు సమయం ఇవ్వని కారణంగా సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులే పరమావధి, విద్యార్థుల భవిష్యత్తు కనుగుణంగా వర్సిటీలు పని చేయాలని చెబుతున్నా స్థానిక వీసీ అసలు విద్యార్థులకు సమస్యలు చెప్పుకోవడానికి సమయం ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పాస్‌వర్డ్ సహాయంతో డేటా బేస్‌లో మార్పులు జరిగిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇద్దరు విద్యార్థులకు గ్రేస్ మార్కులకు అనుగుణంగా మార్కులను ఎడిట్ చేసిన విషయంపై ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఒక విద్యార్థికి మూడు సబ్జెక్టుల్లో 0 మార్కులను 18, 17, 18గా డేటాబేస్‌లో మార్పులు చేశారని ఆరోపించారు. ఈ విషయంలో అప్పటి ఇన్‌చార్జి వీసీ బుర్ర పాత్రపై అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. తీన్‌మార్ మల్లన్న బీసీ మహిళకు, బీసీ ప్రొఫెసర్‌కు మద్దతు ఇచ్చారని, ఒక గిరిజన మహిళను విధుల్లో నుంచి తొలగించటం దారుణమన్నారు. జేఎన్‌టీయూహెచ్ ఎగ్జామ్స్‌లోని డేటా బేస్‌పై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ, బ్రహ్మం, కృష్ణ, ప్రసాద్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మన పార్కులను మనం కాపాడుకుందాం



పార్కులో పిచ్చి మొక్కలను తొలగింపజేస్తున్న కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి

కుత్బుల్లాపూర్: 'మన పార్కులను మనం కాపాడుకుందాం'... అన్న నినాదంతో కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందితో కలిసి కొంపల్లి చెరువు సమీపంలోని పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. నిరుపయోగంగా ఉన్న ఈ పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నట్లు ఫిర్యాదులు అందడంతో స్పందించిన కమిషనర్ పార్కును అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు..

'ఎర్లీ బర్డ్'తో డబ్బులు ఆదా..

కొంపల్లి మున్సిపల్ పరిధిలోని వ్యాపార, వాణిజ్య, గృహ సముదాయ నిర్వాహకులు ఈనెల 1 నుంచి 30లోగా ఎర్లీ బర్డ్ పథకంలో భాగంగా ఐదు శాతం రాయితీ తో ఇంటి పన్నులు చెల్లించి రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. దీంతో సంవత్సరం ముందుగా టాక్స్ కడితే 23% ప్రయోజనం దక్కుతుందన్నారు. జూలై నెల నుండి రెండు శాతం వడ్డీతో కట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి



శ్రీశ్రీ నగర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్, శ్రీశ్రీ నగర్ ప్రధాన కూడలి వద్ద పార్టీ జెండాను పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్‌తో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశాన్ని సంరక్షించే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేస్తారని, దేశం పట్ల అంకిత భావం, దేశభక్తి కలిగిన పార్టీ బీజేపీ ఒక్కటేనన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో విశ్వగురువుగా అవతరించబోతుందని తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కొత్తూరి రమేష్, డివిజన్ మాజీ అధ్యక్షులు జి. రమేష్, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, బాలానగర్ డివిజన్‌లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్‌లో..

రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు పులిగొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. దేశ ప్రజలకు ఉచిత వ్యాక్సిన్, ఉచిత రేషన్ అందించిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందనన్నారు. కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వివేకానందనగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రనగర్‌లో..

మూసాపేట: బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్‌లో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంద్రనగర్ బూత్ అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జెండా ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో నాయకులు శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షులు కిరణ్, సురేష్, కుమార్ గౌడ్, నాగరాజు, విజయ్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.